

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 17 ఆగస్టు 2025 6 పేజీలు


## నూతనబస్సులను ప్రారంభించిన పోచారం

**సూర్య బాన్సువాడ రూరల్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) బాన్సువాడ డిపోకు కేటాయించిన రెండు నూతన ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను శనివారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజులు జెండాఊపి బస్సులను ప్రారంభించారు. నిజామాబాద్ నుండిజహీరాబాదు వరకు బోధన్, బాన్సు వాడ, నిజాంసాగర్ మీదుగా నడిచే సర్వీసు, అలాగే బాన్సువాడ నుండి నారాయణఖేడ్ వరకు పిట్లం, నిజా ంపేట్ మీదుగా నడిచే బస్సు సర్వీసులను అందుబాటు లోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తు న్న మహాలక్ష్మి పథకం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, విద్యార్థినులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారన్నారు. RTC బస్సుల్లో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింద న్నారు. పెరిగిన డిమాండ్‌ను తీర్చడానికే RTC కొత్త బస్సులను కేటాయిస్తుందన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ,ఉద్యోగులు ,విద్యార్థులకుసర్వీసులు మరింత ఉపయోగకర ంగా నిలుస్తాయన్నారు. కొత్త బస్సు సర్వీసులు ప్రారంభం కావడంతో బాన్సువాడ, బోధన్, నిజాంసాగర్ ప్రాంతాల ప్రజలు సులభంగా నిజామా బాద్, జహీరాబాదు పట్టణాలకు చేరుకోవచ్చు. అదే విధంగా పిట్లం, నిజాంపేట్, నారాయణఖేడ్ మార్గం ద్వారా ప్రయాణించే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో బాన్సువాడ డిపో మేనేజర్ శ్రీమతి ఆర్. సరితదేవి ,ప్రజాప్రతిని ధులు, స్థానిక నాయకులు, RTC అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





### పొంగిపొర్లుతున్న

## పోచారం ప్రాజెక్టు

2లో

- ప్రాజెక్టులోకి వస్తున్న భారీ వరద నీరు
- ప్రాజెక్టును సందర్శిస్తున్న అధికారులు.
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



### కృష్ణుడు నడిచిన ధర్మ మార్గం

## సమస్త మానవాళికి ఆదర్శం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలో దుబ్బ శ్రీకృష్ణ దేవాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతు ధర్మ సంస్థపన కొరకు శ్రీ మహా విష్ణువు ఒక్కొక్క యుగంలో ఒక్కో అవతారం ఎత్తుతారని ద్వాపర యుగంలో ఎనిమిదో అవతారంగా శ్రీ శ్రీకృష్ణుడు జన్మించాడని ప్రపం చాన్ని ధర్మ మార్గంలో నడిపించడానికి, ధర్మ సంస్థపన కొరకు శ్రీ కృష్ణుడు నడిచిన ధర్మామార్గం



సమస్త మానవాళికి నిదర్శం అన్నారు. మహా భారత ం, భగవత్ గీత మొత్తం శ్రీ కృష్ణుని జీవిత వృతంషా మే అన్నారు. ముఖ్యంగా భారతదేశం అంటేనే సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అని చిన్నారు



ల దగ్గర నుండి యువతి యువకులు శ్రీ కృష్ణ, గోపిక వేశాధారణలో ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకోవడం జరుగుతుంద న్నారు. నేడు ప్రపంచ దేశాల లో కూడా కృష్ణాష్టమిని పెద్ద ఉత్సవంగా జరుపుకోవడం

(మిగతా 2లో)

### హెచ్చరిక బోర్డులేని

## హైవే పనులు..



### - ప్రమాదాల బాటలో ప్రయాణికులు

**సూర్య నసురుల్లాబాద్**

మెదక్–రుద్రూర్ నేషనల్ హైవే పనులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మెదక్ నుంచి రుద్రూర్ వరకు కొనసాగుతున్న నేషనల్ హైవే 765

(మిగతా 2లో)

## నిండుకుండ లాగా త్రివేణి సంగమ గోదావరి

**సూర్య రెంజల్ :**

2లో



# పొంగిపొర్లుతున్న పోచారం ప్రాజెక్టు

**సూర్య, నాగిరెడ్డి పేట్**

పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయి స్థాయిలో నీటితో నిండి పొంగిపొర్లుతోంది. గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు శనివారం పూర్తి స్థాయిలో నిండింది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు ,1.820 టీఎంసీలు కాగా పూర్తి స్థాయి నీటిమట్టంతో నిండింది. ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి ప్రాజెక్టు కట్టపై నుంచి అలుగు పారుతుంది. ప్రాజెక్టు లోకి 12,867 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్టు ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ డీ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. పోచారం ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు మంజీరా నది ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వెలుతోంది. పోచారం ప్రాజెక్టు ప్రధాన



కాలువ ద్వారా 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, ప్రాజెక్టు కట్టపై నుంచి 12,767 క్యూసెక్కుల వరద నీరు అలుగు పారుతున్నట్టు డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు.పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతుండడంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ప్రస్తుత ఖరీఫ్ తోపాటు రబీ పంటలు సాగవుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రాజెక్టును సందర్శిస్తున్న అధికారులు.**

పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటితో నిండి పొంగిపొర్లుతోండడంతో అధికారులు ప్రాజెక్టును సందర్శిస్తున్నారు. శనివారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు లు ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటిని వారు పరిశీలించారు. ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్ ఫ్లో వివరాలను వారు ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు ను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, స్థానిక ఇరిగేషన్ ఏఈ అక్షయ్ కుమార్,ఆర్ ఐ. మొహ్మద్ తదితరులున్నారు.

## భారీ వర్షానికి కూలినడిగ్రీ కళాశాల ప్రహరీ గోడ

**సూర్య కామారెడ్డి టౌన్**



భారీ వర్షాల కారణంగా కామారెడ్డి డిగ్రీ కళాశాలకు సంబంధించిన గోడ ఖర్చు బీడీ వెంకట్ కూలిపోయింది ఇప్పటివరకు మూడుసార్లు కూలిపోవడం వల్ల కాకతీయ నగర్ కాలనీ 14 వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రతి ఏడాది లాంటి పరిస్థితి వస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ కూలిన గోడను సందర్శించారు. గోడ కూలడంతో సత్వరమే అధికారులకు ఫోన్లో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. వెంటనే సంబంధిత డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే కృష్ణయ్య సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు జెసిబి తోని పడిన గోడను శిధిలాలను తొలగించారు. ఇకముందు వాళ్ళ కాకుండా పర్మినెంట్గా పిల్లలకు వేసి గోడ కడదామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు శాంతించారు.

## కామారెడ్డి పెద్ద చెరువులో గుర్తులేని మగ మృతదేహం లభ్యం

**- ఎస్సై దేవనపల్లి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో స్థానిక పెద్ద చెరువులో శనివారం రోజున మధ్యాహ్నం దేవునిపల్లి పెద్ద చెరువులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి యొక్క మృతదేహం గుర్తించడం జరిగింది. రెండు లేదా మూడు రోజుల క్రితం ఇతను మరణించి ఉంటాడు. ఇతని యొక్క వయసు అందాజా 25 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉంటుంది. మీకు తెలిసిన వారు ఎవరైనా తప్పిపోయి ఉంటే, ఈ ఫోటో తో పోల్చి చూసి, ఇతనికి సంబంధించిన సమాచారం ఏమైనా ఉంటే తెలియజేయగలరు. ఎక్కడైనా తప్పులు పోయి తప్పిపోయిన వారు ఉంటే ఈ ఫోటోతో పోల్చుకొని సంబంధిత దేవనపల్లి పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

## బాలుడుపై వీధి కుక్కల దాడి

**సూర్య మోపాల్**



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలో వీధి కుక్కలు సైర విహారం విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ రోడ్డున వెళ్లే వారి వెంట వెంట పడి దాడి చేయ్యడమే కాకుండా చిన్నారులను సైతం తీవ్ర గాయల పాలు చేస్తున్న ఘటనతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా నగర శివారులోని మోపాల్ మండల్ పాంగ్ర గ్రామ సమీపంలో చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసాయి. దీంతో కుటుంభ సభ్యులు బాలుడిని చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించారు. ఇది మర్చి పోకముందే మరో ఘటన మాధవనగర్ లో గగన్ అనే నాలుగేండ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి తీవ్రంగా గాయల పాలు చేశాయి. వీధి కుక్కల నియంత్రణ కోసం కుటుంబ నియంత్రణ అపరేషన్లకు లక్షలాది రూపాయలు వేచ్చిస్తున్నప్పటికి మున్సిపల్ కమిషనర్, సంబంధిత ఉన్నతాధికారులు సరైన నిఘా పెట్టకపోవడంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన

**సూర్య రాజంపేట**



చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం చివరి శనివారం లక్ష పుష్పార్చన అంగరంగ వైభవంగా జరిగింది. నిజామాబాద్, సిద్దిపేట్, మెదక్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మల్లె, చామంతి, తులసి, గులాబీ, లిల్లీ, పారిజాతం, సంపెంగ, మందార మొదలైన పుష్పాలతో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఈవో శ్రీధర్ రావు, అర్చకులు, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు..

## వాహనాల తనిఖీలు చేసిన పోలీసులు

**సూర్య రెంజల్**



తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని కందకుర్తి చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సంబంధిత ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కందకుర్తి వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో వచ్చే సందర్శకులకు పలు సూచనలను చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఆయన వెంట ఎస్సై రాజు, కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గోకులాష్టిమి వేడుకలు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో, మండల కేంద్రంలో శనివారం శ్రీకృష్ణుని జన్మదిన పురస్కరించుకొని ప్రజలు భక్తిశ్రద్ధలతో గోకులాష్టిమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల ప్రజలందరు శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా ప్రతి ఇంటిలో శ్రీకృష్ణుని ఫోటోకు పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్తూ గ్రామంలో ప్రజలు ఏర్పాటు చేసిన ఉట్టిలను శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న పలువురు యువకులు కొట్టి ఆనందోత్సవాలు జరుపుకున్నారు.శ్రీకృష్ణుని వేషధారణ వేసిన యువకులు ప్రజలని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు,యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 20న రాష్ట్ర మంత్రులు రాక - ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



ఈ నెల 20 న రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు వస్తున్నట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గం లోని నిజాంసాగర్, పిట్లం మండలాల్లో మంత్రుల పర్యటన ఉంటుందన్నారు.

## హెచ్చరిక బోర్డులేని హైవే పనులు..

(మొదటి పేజి తరువాయి)

పనులు ప్రయాణికులకుముప్పుగా మారుతున్నాయి. సుమారు 400 కోట్ల రూపాయలతో చేపడుతున్న ప్రాజెక్టులో ప్రాథమిక భద్రతా చర్యలుకూడా తీసుకోకపోవడంపై స్థానికులుతీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారూ .ప్రధానంగా హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు .పలుమార్లు మీడియా ద్వారా హెచ్చరిక బోర్డులు ెపెట్టాలని సూచించినా కాంట్రాక్టర్లు పట్టించు కోవడం లేదు.ఇంత పెద్ద ప్రాజెక్టుచేస్తూసాధారణ భద్రతా నియమాలను కూడాపాటించకపోవడంసిగ్గుచేటు.

**- వర్షాలతో మరింత ప్రమాదం..**

గత మూడురోజులుగాకురుస్తున్నభారీవర్షాల కారణంగారోడ్డుపనులుమరింత ప్రమాదకరంగా మారాయి. నస్రుల్లాబాబాద్ మండల కేంద్రంలో శనివారంఒకలారీ అదుపుతప్పి డ్రైనేజీలో పడిపోయి న సంఘటన స్థానికుల్లో ఆందోళన రేపింది. ప్రమాదం జరిగిన తర్వాతేహైవేరోడు నిర్మాణసిబ్బంది వెనుక సైడ్లో ఒక హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేయడం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తించింది.ప్రాణాలుపోయాకా,ప్రమాదాలు జరిగిన తర్వాతా బోర్డులుపెడతారా,ఇంత నిర్లక్ష్యం , ఇంకా ఎంతమంది ప్రాణాలతో ఆడుకుంటారనీ ప్రశ్నిస్తున్నారు. హైవే పనుల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలుచేయాలని, ప్రయాణికుల ప్రాణాలను కాపాడే చర్యలు తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఉంది.

## నిండుకుండ లాగా త్రివేణి సంగమ గోదావరి

**సూర్య రెంజల్ :**

మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది నిండుకుండ లాగా పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తుంది. శనివారం త్రివేణి సంగమ గోదావరి నది కి ఎగువ ప్రాంతం నుండి భారీ ఎత్తున వరదనీరు చేరుకోవడంతో గోదావరి పరవళ్ళు తొక్కుతూ నిండుకుండ లాగా ప్రవహిస్తూ నదిలోని శివాలయం నీట మునిగి పోయింది. ఎగువ ప్రాంతాలలో భారీ ఎత్తున వర్షాలు కురవడంతో హరిద్ర, మంజీరా, గోదావరి నదుల నుండి భారీ ఎత్తున వర్షపు నీరు ప్రవహించడంతో గోదావరి పరవళ్ళు తొక్కుతూ దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీ లోకి సుమారు 50 వేలకు పైగా క్యూసెక్కుల భారీ ఎత్తున వరద నీరు చేరుతుంది. గోదావరి నది ప్రవహించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కృష్ణుడు నడిచిన ధర్మ మార్గం సమస్త మానవాళికి ఆదర్శం

(మొదటి పేజి తరువాయి)

గర్వకారణం అన్నారు. ధర్మో రక్షతి రక్షితః అంటే ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. గోవుని దేవతగా పూజించే హిందువులు హిందువుల ఆరాధ్య దైవం అయినా గోవులని రక్షించాలని ప్రతి హిందూ కుటుంబం గోవులను సంరక్షించుకోవాలని ఇంటికో గోమాతను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు గోవుల సంరక్షణకు కఠినమైన చట్టాలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయాలన్నారు. దేశం ధర్మ మార్గం వైపు నడవడానికి ఆ కృష్ణుడి ఆశీర్వాదం దేశ ప్రజలందరి పై ఉండాలని , ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు మరియు 16 డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, శ్రీధర్ గారు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాకి వాగును పరిశీలించిన తహసిల్దార్

**సూర్య పిట్లం**



మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి వెళ్లే రహదారిపై ఉన్న లో లెవల్ వంతేన, కాకి వాగును శనివారం తహసీల్దార్ రాజు నరేందర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో లో లెవల్ వంతేన కాకి వాగును పరిశీలించడం జరిగిందన్నారు.తహసీల్దార్ మాట్లాడుతూ ఈ పరిసర ప్రాంత ప్రజలు ఎవరు కూడా వాగు పరిసర ప్రాంతాలకు వెళ్ళరాదని, చెరువులు, కుంటలు వద్దకు వెళ్ళవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో నివాసం ఉండరాదని పాడుబడిన గోడలలో నివాసం ఉండరాదని, అలాంటివారు ఎవరైనా ఉంటే తమకు సమాచారం అందిస్తే పునరావాసం కల్పిస్తామన్నారు. ఎవరు కూడా విద్యుత్తు స్తంభాలను ముట్టుకోరాదని, వ్యవసాయ పనులకు వెళ్లే రైతు కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఉప తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్పి శీతల్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఉర్దూ మాతృభాష... తెలుగు హృదయభాష...

## - తెలుగు తేనెలోలికలో ముస్లిం యువతి ఆఫ్రిన్

**సూర్య బాన్సువాడ ప్రతినిది**

సాంప్రదాయ ముస్లిం కుటుంబంలో జన్మించిన ఆఫ్రిన్,బాన్సువాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు సయ్యద్ లతీఫ్ కుమార్తె. మాతృభాష ఉర్దూని ఆప్యాయంగా అనుభవించినా ఆమె హృదయాన్ని ఆకట్టుకున్నది మాత్రం తెలుగుభాష.ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్న ఆఫ్రిన్ డిగ్రీలోకి రాగానే తెలుగు సాహిత్యాన్ని ఎంచుకుంది. ముస్లిం యువతికి తెలుగు ఎందుకు అనే ప్రశ్న పలువురి నోటి మీద వినిపించినా ఆమె



జవాబు తన ప్రతిభతోనే చెప్పింది. బీఏ తెలుగు సాహిత్యంలో మూడేళ్ల వరుసగా నూటికి నూరు మార్కులు సాధించి అరుదైన రికార్డు సృష్టించింది. తెలంగాణ విశ్వ విద్యాలయంలో ఎంఏ తెలుగుపూర్తిచేసి,విశ్వవిద్యాలయటాపర్గా నిలిచింది.ఇటీవల జరిగిన స్నాతకోత్సవంలో గవర్నర్ చేతులమీదుగా గోల్డ్ మెడల్ ,పీహెచ్డీ పట్టా స్వీకరించింది.అంతటితో ఆగని ఆఫ్రిన్, నెట్, సెట్ అర్హత సాధించి పీహెచ్డీ పరిశోధనలో అడుగుపెట్టింది. తెలంగాణ రచయిత్రులు అనే పుస్తకాన్నిరచించింది.రచించిన పుస్తకాన్ని బాన్సువాడ ఎమ్మెల్యే,రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి అంకితం చేశారు .ప్రస్తుతం తెలంగాణ విశ్వవిద్యాలయందక్షిణ ప్రాంగణంలో తెలుగు (తులనాత్మక సాహిత్యం) పార్ట్టైం లెక్చరర్గా బోధిస్తోంది.భాషపై ఉన్న ఆరాధన, పరిశోధనలో నిబద్ధత, బోధనలో నైపుణ్యం,ఆమెను విద్యార్థులకు ఆదర్శంగా నిలిపాయి.



**- గుర్తింపు & ప్రేరణ**

ముస్లిం యువతి అయినప్పటికీ తెలుగు భాషపై చూపిన ప్రేమ, పట్టుదల, కృషి వల్ల ఆఫ్రిన్ అవార్డులు, ప్రశంసలు అందుకున్నారు.భాషకు మతం లేదు, అక్షరానికి సరిహద్దు లేదు అనే నానుడికి ఆఫ్రిన్ జీవితం సాక్ష్యం.ఆమె ప్రయాణం తెలుగుసాహిత్యాన్ని ఆరాధించే కొత్తతరాలకు ప్రేరణ.భాషనుకేవలంపాఠ్యాంశంగా కాకుండా, జీవనసాధనంగా మలచిన ఆఫ్రిన్ నిజమైన "తెలుగు తేనెలో తడిసిన ముస్లిం ముద్దుబిడ్డ."

# ఎస్సారెస్పి లోకి భారీగా వరద నీరు...

## - దాదాపు లక్ష క్యూసెక్కుల నీటి రాక - విష్ణుపురి,గైక్వాడ్,మాలీగావ్,బాబ్లి ప్రాజెక్టుల ద్వారా నీరు రాక

**సూర్య బాల్కొండ/ముప్కాల్**

ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ,విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టులనుండి ఎస్సారెస్పీప్రాజెక్టులోకి 104879 లక్ష క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు 80.501 టీఎంసీలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టీఎంసీలుగా ఉందని ప్రాజెక్టు ఏ.ఈ.ఈ.రవి తెలిపారు. ప్రధాన కాలువలు కాకతీయ కాలువ ద్వారా



4625 వేల క్యూసెక్కులు,మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టీఎంసీలుగా ఉందని 1 జూన్ నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసీల నీరు వచ్చి చేరింది.1 జూన్ నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.

**- గోదావరి నది దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...**

గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.

## సిఎంసి హాస్పిటల్ బాధ్యతలు డాక్టర్ అజ్జ శ్రీనివాస్‌కి

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లిలో ఉన్న సి.ఎం.సి మెడికల్ కాలేజీ, హాస్పిటల్ మెదక్ దయాసిస్ ఆధ్వర్యంలో నిర్వహించే సంస్థ అని దీనిని పునః ప్రారంభిస్తున్నామని,మెడికల్ బోర్డు కన్వీనర్ డాక్టర్ దయానంద్ తెలిపారు. గతంలో హాస్పిటల్ పై వచ్చిన వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు.డిచ్ పల్లి మండల కేంద్రంలోని సిఎంసి మెడికల్ కళాశాల హాస్పిటల్లో CSI మెదక్ దయాసిస్ మెడికల్ బోర్డు కన్వీనర్ డాక్టర్ దయానంద్ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. CMC మెడికల్ కళాశాల స్థానికుల అభివృద్ధి కోసం ప్రారంభించడం జరిగిందని, కొన్ని అనివార్య కారణాల వల్ల మూతపడిందని దానిని పునః ప్రారంభం చేస్తున్నామని వెల్లడించారు.ముందుగా హాస్పిటల్ నిర్వహణ కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ అజ్జ శ్రీనివాస్ బృందం హాస్పిటల్ నిర్వాహణ చేస్తుందని,2025-26 అకాడమిక్ ఇయర్ లో మెడికల్ నర్సింగ్ కాలేజీ ప్రారంభిస్తున్నామని,వచ్చే అకాడమీ ఇయర్ నాటికి మెడికల్ కళాశాలను పూర్తిస్థాయి, అనుమతులతో ప్రారంభించుకుంటామని అన్నారు. CMC మెడికల్ కాలేజ్ హాస్పిటల్ సీఎస్ఐ మెదక్ దయాసిస్ బాధ్యత అన్నారు.డాక్టర్ అజ్జ శ్రీనివాస్ ఆధ్వర్యంలో CSI మెదక్ దయాసిస్ పర్యవేక్షణలో హాస్పిటల్ నిర్వహణ జరుగుతున్నదని బోర్డు కన్వీనర్ డాక్టర్ దయానంద్ పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో బోర్డు మెంబర్లు ప్రసాద్, రావుల సాంసన్, పాస్టర్ రవరెంట్ ఏసు కుమార్,మెట్టు సాంసన్,డాక్టర్ అజ్జ శ్రీనివాస్,డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సుమన్,CMC సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరి నదిని పరిశీలించిన తహసిల్దార్

**సూర్య-నవీపేట్**



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కోస్లి శివారులో గల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని శనివారం తాహాసిల్దార్ వెంకటరమణ మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తో కలిసి పరిశీలించారు. మహారాష్ట్ర లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలైన కోస్లి, యంచ, నందిగాం, నాళేశ్వర్ గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో అధికారులకు సమాచారం అందించాలని, అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి 1,04, 879 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో గరిష్టం గా లక్ష క్యూసెక్కులకు పైగా వరద నీరు రావడం ఇదే మొదటిసారి కావడంతో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులకు 1,083 అడుగులు చేరుకుంది. వారితోపాటు ఏఈఓ వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య బోధన్ రూరల్**

బోధన్ మండలం అమ్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంకిత,శ్రీజ,ప్రజ్వలు త్రిబుల్ ఐటీ ప్రవేశాలకు సీటు సాధించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలేవర్ ప్రభాకర్ రూ 3వేలు,పిఏసిఎస్ సీఈవో రాజేశ్వర్ 4వేలు,విశ్రాంత ఉపాధ్యాయుడు ఖలీల్ 7 వేలు నగదు పురస్కారాన్ని అందజేశారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ యువకులు,గ్రామస్తులు సంయుక్తంగా విద్యార్థినిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పోరెడ్డి గంగాధర్, పల్లెన్న, ప్రభాకర్,రూమ్మాజీ, రాజు,సాయన్న, అశోక్,సాయి, వెంకటేష్, రాము, అస్రార్, సాయిలు, సంతు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



పచ్చల నడుకుడా గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా అనారోగ్య కారణాల వల్ల వైద్యం చేయించుకున్న చేపూర్ దేవాయికి 23 వేల రూపాయలు, పెద్ద సాయిలుకు 12500 రూపాయల చెక్కులను కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, వారికి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులను తీసుకున్న బాధితులు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని అన్నారు. ఇట్టి చెక్కులను మంజూరు చేయించిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డల నరసయ్య, గడ్డవాతల నర్సారెడ్డి, కురుమ రాజేందర్, జాపిరి నరేష్, జాపిరి రమేష్, కురుమ సాయిరాం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణపై విచారణ

**సూర్య మోపాల్**

తనను కుల బహిష్కరణ చేయడమే కాకుండా బెదిరింపులతో ప్రాణానికి హాని కలిగించేలా వ్యవహారిస్తున్నారని సింగం పల్లి గ్రామానికి చెందిన పల్లికొండ నడ్పి పోశెట్టి పోలీసులకు ఫిర్యాదు చేసారు. సదరు పిర్యాదుపై విచారణ చేపట్టినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. గ్రామానికి వెళ్లి కుల పెద్దలు, చుట్టు పక్కల వారితో మాట్లాడి వివరాలు సేకరించామని దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో టి కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామాలలో పిల్లలకు శ్రీకృష్ణుని వేషధారణ చేసి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేశారు. పిల్లలు గోపిక వేషధారణతో కోలాటలాడుతూ పండుగను ఘనంగా నిర్వహించారు.

## దాడి చేసిన వారిపై కేసు నమోదు

**సూర్య మోపాల్**

మోపాల్ మండల కేంద్రానికి చెందిన బండమీద బుచ్చన్నపై దాడి చేసి గాయపర్చిన నలుగురిపై భాధితుడు కొడుకు మధు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్వో సుస్మిత తెలిపారు. మధు ఇంటి నిర్మాణం చేపడుతున్న స్థలం విషయంలో మాట్లాడేందుకు రాజశేఖర్ రెడ్డి, సోదరుడు నరేష్ రెడ్డి, తల్లిదండ్రులు నారాయణ రెడ్డి, లక్ష్మి అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో మాట మాట పెరిగి గొడవ పడ్డారు. నలుగురు కటుంభసభ్యులు కలిసి మధు తండ్రి బుచ్చన్నపై దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్వో తెలిపారు.

## సంతోషిమాత ఆలయానికి పూజ సామాగ్రి వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక నాగేశ్వర ఆలయ ఆవరణలో ఉన్న సంతోషిమాత ఆలయానికి మండల కేంద్రానికి చెందిన బూర్ల రాజేశ్వరి-గుండయ్య దంపతులు శనివారం ఇత్తడి చెమ్మలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు, ఆలయ కమిటీ సభ్యుడు పురం రాజమౌళి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతుగా సహకారం అందించడం అభినందనీయమన్నారు. రానున్న రోజులలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు.

## అక్రమంగా మద్యం విక్రయించిన వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని పలు ప్రాంతాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం అక్రమంగా మద్యాన్ని, కల్లును విక్రయించిన ఐదుగురు వ్యక్తులపై ఐదు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాలలో మద్యాన్ని అమ్ముతున్న వారిపై నిఘా వేసి పట్టుకున్నట్లు ఆయన వివరించారు.

### శ్రీకృష్ణ ధ్యాన మందిరంలో

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక అశోక్ నగర్ కాలనీలో గల శ్రీకృష్ణ ధ్యాన మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం రోజు నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అఖిల భారతీయ మానవ పరిషత్ రాష్ట్ర అధ్య క్షులు పరమ పూజ్య పీఠాధిపతి శ్రీ గాంధారికర్ బాబా ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నుండి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ ధ్యాన మందిరం సేవా సమితి అధ్యక్షులు సంఘం శివాజీ రావు పాటిల్ ఆధ్వర్యంలో మార్వాడి పటేల్ కంపెనీ అండ్ గ్రూప్ కంపెనీ వారు సుమారు 300 మంది ఉత్తర భారత దేశంలో ఏ విధంగా వేడుకలు జరుపుతారో నాట్యం చేస్తూ నృత్యాలు చేస్తూ ధ్యాన మందిర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా



అలయ శ్రీకృష్ణ సేవాసమితి అధ్యక్షులు సంఘం శివాజీ రావు పాటిల్, జె కిషన్ రావు పాటిల్, ధర్మరావుపేట గంగాధర్ రావు, రిపోర్టర్ గంగా ధర్ రావు, కాంట్రాక్టర్ బాలార్జున గౌడ్, ఉపేం దర్ రెడ్డి, మాజీ సేవా సమితి సభ్యులు పోతం గల్ కిషన్ రావు, ముకుందరావు, బొంపల్లి శ్యామ్ రావు, దుబ్బ రాజం సెట్ శ్రీకృష్ణ ధ్యాన మందిరం కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, ఉపాధ్యక్షులు భూమేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వనిత రామ్మోహన్రావు, రాంపూర్ భక్త భజన మండలి, బ్రాహ్మణపల్లి భక్త భజన మండ లి, ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. శనివారం రోజున మహంతి పీఠాధిపతి గాంధారికర్ బాబా, శ్రీకృష్ణ ధ్యాన మందిరం సేవాసమితి అధ్యక్షులు సంఘం శివాజీ రావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉట్టిగొట్టిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణంలోని పలువురు మార్వాడి భక్తుల తో పాటు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సహకరించిన టువంటి సభ్యులకు మహంతి పీఠాధిపతి బాబా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ

**- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

**సూర్య మోపాల్**

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీకి తగిన గుణ పాఠం చెప్పాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మోపాల్ మండలంలోని న్యాలకల్ గ్రామం లో గల మాసాని చెరువు గేట్లు ఎత్తి నిజాంసాగర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబెడ్కర్ రచించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. భాజపా దొంగ ఓట్లతో గెలుస్తుందని ఆరోపించారు దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఈ నెల 17న బీహార్ లో చేపట్టే ఉద్యమాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆధార్ కార్డుకు లింకు లేకపోవడంతో ఒకే వ్యక్తి అనేక చోట్ల ఓటు వేస్తు న్నారని దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంద న్నారు. నిజాంసాగర్ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించా రు. రైతులు సంతోషంగా ఉండాలని ప్రభుత్వం పంటలకు సరిపోయే నీరు, కరెంట్, ఎరువులు, విత్తనాలు, అందిస్తుందని పేర్కొన్నారు. సింగిల్ విండో పాలకవర్గం పదవీ కాలం మళ్లీ ఆదేశాలు వచ్చే వరకు కొనసాగేలా అవ కాశం ఇచ్చారని తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, సొసైటీ చైర్మెన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, నాయకులు గంగప్రసాద్, కిరణ్ రావు, సతీష్ రావు, విద్యాసాగర్, శ్రీను, సతీష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఈ బానుప్రకాష్, డీఈ బాలరాజు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు,రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుపోచారంశ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి69 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) రూ.26,43,500 చెక్కులను పంపి ణీ చేశారు.బాన్సువాడ గ్రామీణ మండలంలో 23 మందికి రూ.7,11, 000, బాన్సువాడ మున్సిపాలిటీలో 10 మందికి రూ.3,24,000,బీర్కూర్ మండలం 05 గురికి రూ.1,56,000,నసురుల్లాబాద్ మండలంలో 10 మందికి రూ.3,39,000, మొస్రా మండలంలో 03 మందికి రూ.72,000, చందూర్ మండలంలో04 మందికిరూ.1,22,500, వర్నిమండలంలో 05 మందికి రూ.6,25,000రుద్రూర్ మండలంలో 4 మందికి రూ.1,44,000 కోటగిరి మండలంలో 02 కి రూ.46,000 పోతంగల్ మండలంలో ముగ్గు రికి రూ.1,04,000,మొత్తం బాన్సువాడనియోజకవర్గంలోని 69 మంది లబ్ధిదారులకు రూ.26,43,500/- సహాయనిధి చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, బాన్సువాడ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులుపాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**సూర్య రెంజల్**

మండలంలోని ఆయా పాఠశాలలు, ఆలయాల వద్ద శ్రీ కృష్ణాష్టమి జన్మది నం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి పర్వ దినాన్ని పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణ మరియు గొల్ల భామల వేష ధారణలో సాంస్కృతిక ప్రదర్శించారు.కృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ముగింపు ఘట్టంగా నిర్వ హించి సహపంక్తి భోజనాలతో వేడుకలను ముగిస్తారు.

## సోయా పంటలను పరిశీలించిన అధికారులు

**సూర్య రెంజల్**



గత రెండు రోజుల నుండి కురుస్తు న్నటువంటి వర్షాలకు నీట మునిగి పోయిన పంటలను వ్యవసాయ అధి కారి ఏడిఏ అలె అహ్మద్ పరిశీలించారు. శనివారం మండ లంలోని బోర్గం, నీలా, కందకుర్తి శివార్లలో వర్షానికి సోయా పంటలను నష్టపోయిన వాటిని వారు పరిశీలించారు. సోయ పంటలు ఎక్కడైనా నీట మునిగిపోయి నష్టపోయినట్లయితే అధికారులకు సంప్రదించి సమాచారాన్ని అందించాలన్నారు. వర్షానికి వరి పంటకు తెగుళ్లు వచ్చే అవకాశాలు ఉంటాయి. రైతులు జాగ్రత్తలు పాటిస్తూ, అధికారులను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్, ఏఈవో లు అజయ్, సాయిలు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు

**- ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి**

**సూర్య- ఇక్కనూర్**



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజ లను అప్రమత్తం చేసినట్లు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. శని వారం మండలంలోని పలు గ్రామాలలో ఆయన పర్యటించి శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని గుర్తించి ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీలలో ఉన్న భవ నాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడికి తరలించారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు పునరావాస కేంద్రాలు ఉంటాయని చెప్పారు. ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఎంపీడీవో వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ వేల్పూర్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య వేల్పూర్**



గత ఐదు సంవత్సరాలుగా పేద నిరుపేదలకు సహా యం చేస్తూ అందరి మన్న నలు పొందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ నూతన కార్యవర్గాన్ని ఈరోజు ఎన్నుకున్నారు. 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఈరోజు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా రజనీకాంత్ ఉపాధ్యక్షునిగా సురేష్ కోశాధికారి సందీప్ కార్యదర్శిగా వినోద్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు చదువుతోపాటు సాంప్రదాయాలను నేర్పించాలి

**సూర్య- ఇక్కనూర్**



విద్యార్థులకు చదువుతోపాటు మన సాంప్రదాయాలను నేర్పించాలని, మండ ల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ విద్యాలయ కరస్పాండెంట్ బండి సుధాకర్ చెప్పారు. శనివారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సిద్ధార్థ విద్యాలయంలో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికమ్మల వేషధారణ వేసి పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణ పట్టణవాసులను అలరించింది. అనంతరం పాఠశాల కరస్పాం డెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదు వుతోపాటు క్రీడలు, దేశ సంప్రదాయాలను వివరిస్తూ అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ గౌడ్, రవి, బాబు, సర్దార్ పాఠ శాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర ఆరోగ్యశాఖ కమిషనర్**

**సూర్య- ఇక్కనూర్**



ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది గ్రామా లలో అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ వైద్య సిబ్బందికి వివరించారు. శనివారం ఆయన రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తో కలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ మలేరియా వ్యాధుల బాధితుల వివరాలను మండల వైద్యాధికారిని అడిగి తెలుసుకుని ఆస్పత్రిలో అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, మండల వైద్యాధికారి హేమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, వైద్యురాలు దివ్య, హెల్త్ అసిస్టెంట్ సతీష్ సిబ్బంది ఉన్నారు.

## చైతన్య విద్యాలయంలో జన్మాష్టమి వేడుకలు

**సూర్య- ఇక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో శని వారం జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బూర్ల రేణు కుమార్ మాట్లాడుతూ జన్మాష్టమి వేడుకలను ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారి వాజ్ పేయి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు స్వతంత్ర సమరయోధులుగా, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి భారతరత్న అటల్ జీ దేశం గర్వించదగ్గ నాయకుడని అన్నారు.జాతీయ పునః నిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో క్రియాశీలకంగా పనిచేసారన్నారు.రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం దేశ అభివృద్దే లక్ష్యంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా,తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షులుగా పని చేసారన్నారు. మొదట రెండు ఎంపీ స్థానాలకె పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వాతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ కొనియాడారు.3 సార్లు భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి సూపరిపాలన అందించి చరిత్రలో ఎక్కిన నాయకుడని రాజకీయ భీష్మ పితామహుడుగా అటల్ జీ. రాజకీయ పార్టీలకు అతితంగా అందరు మెచ్చిన నాయకుడని అన్నారు. అటల్ జీ నాయకత్వంలోనే భారతదేశంలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేసారన్నారు.ఆర్థిక వ్యవస్థ పటిష్టకు ఆనాడు అటల్ జీ వేసిన పునాది నేడు మూడోవ స్థానంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని,విదేశాంగా విధానంతో సహా అన్ని రంగాలలో గణనియమైన సంస్కరణలు చూసిందన్నారు.పోక్రాన్ -2 అనుపరీక్ష, లాహోర్ డిక్లరేషన్ వంటి దౌత్య కార్యక్రమాల ద్వారా శాంతిని పెంపొందించడం జరిగిందన్నారు.అటల్ జీ సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినం సందర్బంగా సూపరిపాలన దినంగా మనం అధికారికంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు.ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి దేశమే మాకు ప్రధానం అన్న అటల్ జీ వ్యాఖ్యలు రాజకీయ నాయకులను ఎంతగానో ప్రేరేపిస్తాయన్నారు.నేటి యువ తరం, రాజకీయ నాయకులు అందరు అటల్ జీ ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి, అటల్ జి, కలలు కన్నా జాతీయ పునః నిర్మాణం కోసం అందరు కలిసి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ గారు, బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, కోదూరు నాగరాజు, పుట్టవీరేందర్, హరీష్ రెడ్డి, పంచ రెడ్డి శ్రీధర్, మట్టం పవన్, పవన్ ముందడ, చిరంజీవి, ఇప్పకాయల కిషోర్, లక్కం భూమేష్, మురళి, సుగంధం హరీష్,వెంకట రాములు, నరేష్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**- ఎస్సై శివకుమార్**

**సూర్య నిజాంసాగర్**



గణేష్ పండుగ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని నిజాంసాగర్ ఎస్సై శివ కుమార్ అన్నారు. శనివారం గోర్గల్ గేటు వద్ద గల ఫంక్షన్ హాల్లో నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల గణేష్ మండపాల సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో పండగ ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.మండపాల వద్ద మద్యం సేవించవద్దని అన్నారు.మండపాల వద్ద నిర్వాహకులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సలహాలు సూచనలు చేశారు ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది శ్యామ్, బాల్ రాజు, రాజు, గణేష్ మండపాల సభ్యులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు శనివారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద పరిస్థితి గురించి ఏఈఈ సాకేత్ ను అడిగి వివరాలను తెలుసుకున్నారు వరద తీవ్రతను బట్టి ప్రణాళిక చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు కాలేక్,మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి ఉన్నారు.

## కామారెడ్డి బాడీ బిల్డర్స్ కాంపిటీషన్

**సూర్య కామారెడ్డి టౌన్**



పట్టణంలో మిస్టర్ కామారెడ్డి బాడీ బిల్డర్స్ కాంపిటీషన్‌ను నవంబర్ 16న నిర్వ హించనున్నట్లు మదీన్ మానియా, పవర్ హౌస్ జిమ్ ప్రతినిధులు నవీన్, యాసిన్ తెలిపారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిమ్ యజమానులంతా కలిసి చాలా సంవత్సరాల తర్వాత కామారెడ్డిలో జిల్లాస్థాయి బాడీ బిల్డర్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో 7 కేటగిరీలు ఉంటాయని, 50-55, 55-60, 60-65, 65-70, 70-75,75-80, 80-8 కేటగిరీలలో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజెస్ ఉంటాయని తెలిపారు.పోటీల్లో పాల్గొనే వారికి 500 రిజిస్ట్రేషన్ ఛార్జీలు నిర్ణయించడం జరిగిందని వివరించారు. ఆసక్తి ఉన్నవాళ్లు 9848278436 నంబరును సంప్రదించాలని సూచించారు. పోటీలు ఎక్కడ నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు. జిల్లాలోని బాడీ బిల్డర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శివ, లిఖిత్ గౌడ్, మహిపాల్, రథీఫ్ రెడ్డి, తేజ, ఎజాజ్, దేవా పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చొరవతో ట్రాన్స్ఫార్మర్ బిగింపు

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి 07**



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని తూజాల్పూర్ గ్రామంలో వ్యవసాయపు బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ఎస్ ఎస్ 20 గల 63 కెవి ట్రాన్స్ఫార్మర్ లో ఓల్టేజి సమస్య అధికంగా ఉండడంతో పలుమార్లు మోటార్లు కాలిపోతూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి రైతులు తీసుకెళ్లగా తక్షణమే ఎస్. ఈ శ్రావణ్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడి 100 కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించగా శుక్రవారం రోజున ట్రాన్స్ఫార్మర్ బిగిచగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న లో ఓల్టేజి ఇబ్బందులు తెలుపగానే సత్వరమే సమస్య తీర్చిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ కిషన్, రైతులు చంద్రాగౌడ్, తలారి ప్రభాకర్, శంకర్, దేవి, రాములు,రంజిత్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ జాగరణ మంచ్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు ఆర్ఎస్ఎస్ సంఘుసచలక్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో నూతనంగా జిల్లా కమిటీని నియమించినట్లు RSS జిల్లా సంఘచాలక్ బొడ్డు శంకర్ జీ ప్రకటించారు. జిల్లా సంయోజక్‌గా మహేష్ రెడ్డి, సహ సంయోజక్‌గా రాజేశ్వర్ గౌడ్, విచార విభాగ ప్రముఖ్‌గా లింబాగౌడ్,మహిళా ప్రముఖ్‌గా శైలేజ,సంపర్క్ ప్రముఖ్‌గా మహేష్,సంఘర్షణ ప్రముఖ్ గా సంతోష్ నేత,పర్యావరణ ప్రముఖ్‌గా ఆంజనేయులు,సహ పర్యావరణ ప్రముఖ్‌గా నరేష్, శోధ్ ప్రముఖ్‌గా దిలీప్, ప్రౌడ ప్రముఖ్‌గా రాములు,యువ ప్రముఖ్ గా నవీన్ గౌడ్,ప్రచార ప్రముఖ్‌గా గౌతమ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత సహ సంయోజక్ అశోక్ జీ,RSS జిల్లా కార్యవాహ సంతోష్ రెడ్డి,ఇందూర్ విభాగ్ సహ సంయోజక్ రాజాగౌడ్, ప్రాంత యువ ప్రముఖ్ డా.రాహుల్, స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధులు డా.యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పాలకవర్గాల పదవికాలం పెంపుపై హర్షం వ్యక్తం చేసిన చైర్మన్లు

**సూర్య పిట్లం**

ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్ పదవి కాలాన్ని మరోసారి ఆరు నెలలు పొడిగించినందునందుకు గాను మండలంలోని సహకార సంఘం చైర్మన్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రం అయిన పిట్లంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు, ఎంపీ సురేష్ షెట్కర్ చిత్రపటానికి ఫాలభిషేకల చేశారు. చైర్మన్లు మాట్లాడుతూ ప్రభుత్వ సహకార సంఘాల పాలకవర్గాల పదవికాలం పెంచినందుకు గాను, రైతులకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంఘాలలో సరిపడ ఎరువులు ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎసిసిబి డైరెక్టర్ సాయిరెడ్డి, మండలంలోని సహకార సంఘం చైర్మన్లు,ఒంటరి శపథం రెడ్డి. జార నాగి రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలకు కూలిన గోడలు

**- ఏడుగురు సభ్యుల కుటుంబం నిరాశ్రయం**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన లంబడి శంకర్ ఇంటి గోడలు కురిసిన వర్షాల కారణంగా కూలిపోయాయి. ఈ ఇంటిలో ఆయన కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిపి ఏడుగురు నివసిస్తున్నారు. గోడలు పడిపోవడంతో కుటుంబం తాత్కాలికంగా ఆశ్రయం కోల్పోయింది. వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి బాధిత కుటుంబాన్ని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పునరావాసం కల్పించారు. గ్రామస్తులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ బాధితులకు సహాయం అందించాలని కోరుతున్నారు. వర్షకాలంలో ఇలాంటి సమస్యలు మరింతగా ఎదురవుతాయనే భయం వ్యక్తమవుతోంది.

## వర్షాలు కురవడం పట్ల ప్రత్యేక పూజలు

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల భారీ వర్షాలు కురుస్తూ కుంటలలోకి, చెరువులలోకి నీరు వచ్చి చేరుతుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయంలో మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవడం వల్ల రైతులు వేసిన పంటలు బాగా పండుతాయని, ప్రజలందరూ స్వామి వారి దయతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారికి అభిషేకాలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షు డు ఏనుగు శ్రీనివాసరెడ్డి ఉన్నారు

## 11వ జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్ సెలక్షన్స్

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22-8-2025 నాడు 11వ జిల్లా అథ్లెటిక్ అండర్ 14,16,18,20 సంవత్సరాల బాలబాలికలకు సెలక్షన్ ఉదయం 8 గంటల నుండి ఇందిరాగాంధీ స్టేడియం లో జరుగుతాయని ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి మరియు కార్యదర్శి అనిల్ కుమార్ తెలిపారు. రన్నింగ్ లాంగ్ జంప్ జావలిన్ త్రో షార్ట్ పుట్ డిస్కస్ త్రో గల అంశాలలో పోటీలు నిర్వహించబడును వీటిగాను ప్రతి విద్యార్థి భర్త్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు జిరాక్స్ తో రాగలరు, ముఖ్యంగా ప్రతి పాఠశాల నుండి ఒక అంశం కు ఇద్దరు విద్యార్థులు మాత్రమే రాగలరు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

## - రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కు ఫోన్

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గంలో వరదల వల్ల ముంపునకు గురైన ప్రాంతాలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం అధికారులతో కలిసి పర్యటించి పరిశీలించారు. భారీ వర్షాల వల్ల జుక్కల్ నియోజకవర్గం లో వరదలు వచ్చి నష్టం జరిగిందని తెలుసుకున్న ఆయన శనివారం హుటాహుటిన హైదరాబాద్ నుండి జుక్కల్ నియోజకవర్గానికి వచ్చారు. హైదరాబాదు నుండి బయలుదేరి వస్తూ మార్గమధ్యలో కారులో నుండే జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ కు ఫోన్ చేసి మద్నూర్ మండలంలోని చిన్న ఎక్లారా గ్రామ శివారులో సుమారు 500 నుండి 600 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని, అధికారులతో నివేదికను సిద్ధం చేయాలని,వరదల వల్ల జరిగిన నష్టాన్ని, చిన్న ఎక్లారా గ్రామంలో వర్షాల వల్ల చెక్ డ్యామ్ కు సంబంధించిన కెనాల్స్ తెగిపోయి గ్రామం ముంపుకు గురైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాసిరకం పనులతో నిర్మించిన చెక్ డ్యామ్ నాణ్యత లోపించి దెబ్బతినడంతో ఈ పరిస్థితికి కారణమని ఎమ్మెల్యే అన్నారు. చెక్ డ్యామ్, కెనాల్స్ ను పునర్నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే తానే స్వయంగా వాటి నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్ వేసి అధికారులకు వివరించారు. అధికారుల బృందం జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక రూపొందించి ఇవ్వాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాలు తగ్గి పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని వరద ప్రాంతాలను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శనివారం పరిశీలించారు వర్షాలు కురుస్తూ ఉండడంతో జుక్కల్ మద్నూర్ ప్రధాన రహదారి మధ్యన ఉన్న అంతపూర్, తడ్గుర్ వాగులుపొంగి పొర్లుతున్నాయి దిగువ భాగాన ఉన్న సోమూర్, చిన్న ఎక్లారా గ్రామాల మధ్యలో ఉన్న లో లెవెల్ వంతెనల పై నుండి వరద పారడంతో రోడ్లు పాడయి పోయాయి. ఈ ప్రాంతాలను శనివారం సందర్శించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ పాడైపోయిన రోడ్లకు వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని సంబంధి త శాఖ అధికారులనుఆదేశించారు. మద్నూర్ జుక్కల్ రహదారిలో అంతపూర్ తడ్గుర్ వద్ద వాగు వరద దాటికి పాడైపోయిన రోడ్డును వరద తగ్గి, రోడ్డు రిపేర్ అయ్యేంత వరకు రోడ్డును మూసివేసి, రాకపోకలు నిలిపివేలన్నారు.ఇంక ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇంకా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దు అన్నారు. జుక్కల్, మద్నూర్ మండలాల మధ్య గ్రామాల మధ్యలో వర్షాలకు వాగులు పొంగి పొర్లు తున్నాయి. ప్రజలు వర్షాలు తగ్గే వరకు మరి ముఖ్యంగా రాత్రి సమయాలలో ప్రజలు ఎవరు ప్రయాణాలు చేయవద్దు అన్నారు. సబ్ కలెక్టర్ వెంట మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, ఎంపీడీఓ రాణి, ఎస్ హెచ్ ఓ విజయ్, ఆర్ అండ్ బి ఏఈఈ పాల్గొన్నారు.

## కోనాపూర్ చెరువుకుజలకళ

**సూర్య బాన్సువాడ రూరల్**



గత మూడు రోజులుగా కురుస్తున్న నిరంతర వర్షాల కారణంగాబాన్సువాడమండల పరిధిలో వాగులు ,వంకలుఉప్పొంగిప్రవహి స్తున్నాయి. మండలంలోని కోనా పూర్ గ్రామపెద్ద చెరువునిండు కుండలా నిండిపోయిఅలుగులుపారుతున్నాయి . చెరువు అలుగు పారుతుండడంతో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని దృశ్యాలను వీక్షిస్తున్నారు.చేపలు పైకి ఎగురుతూ ఉత్సాహంగా ప్రవహిస్తున్న జలపాత దృశ్యాలను చూసి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, యువకులు చెరువు వద్ద నీటి ప్రవాహాన్ని పట్టుకుని ఆడుకుంటూ హర్షం వ్యక్తం చేస్తుండగా, పెద్దలు మాత్రం భద్రతా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.భారీ వర్షాలతో చెరువులు,వాగులు నీటితో కళకళలాడ ుతుండట ంతో పంటలకు ఉపశమనం కలుగుతుందనే ఆనందం రైతుల్లో నెలకొంది. కోనాపూర్ చెరువు నిండిన దృశ్యం గ్రామానికి శోభను తెచ్చిపెడుతుండగా, వర్షాలు తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులు గ్రామ ప్రజలకు సూచిస్తున్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 31,500క్యూసెక్కుల ఇన్ ఫ్లో

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 31,500 వేల క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ శివ కుమార్ శనివారం సాయంత్రం తెలిపారు.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1397.66 అడుగులు, టీఎంసీలలో 17.80 టీఎంసీలకు గాను 9.02 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉన్నట్లు ఆయన తెలిపారు.ప్రాజెక్టు ఎగువ భాగంలో ఉన్న సింగూరు ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతూ ఉండడంతో పాటు,వర్షాలు కురుస్తూ ఉండడంతో ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరిగిందన్నారు.

## ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చొరవతో ట్రాన్స్ఫార్మర్ బిగింపు

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం లోని తూజాల్పూర్ గ్రామంలో వ్యవసాయపు బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ఎస్ ఎస్ 20 గల 63 కెవి ట్రాన్స్ఫార్మర్ లో ఓల్టేజి సమస్య అధికంగా ఉండడంతో పలుమార్లు మోటార్లు కాలిపోతూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి రైతులు తీసుకెళ్లగా తక్షణమే ఎస్. ఈ శ్రావణ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడి 100 కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించగా శుక్రవారం రోజున ట్రాన్స్ఫార్మర్ బిగిచగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న లో ఓల్టేజి ఇబ్బందులు తెలుపగానే సత్వరమే సమస్య తీర్చిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ కిషన్, రైతులు చంద్రాగౌడ్, తలారి ప్రభాకర్, శంకర్, దేవి, రాములు,రంజిత్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం టోల్ ప్లాజా వద్ద ప్రారంభమైన వార్షిక పాస్ సంవత్సరానికి 3000 రూపాయలు

**సూర్య పిట్లం**



మండలంలోని జాతీయ రహదారిపై ఉన్న ధర్మారం టోల్ ప్లాజా వద్ద వాహనాల కోసం వార్షిక పాస్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళూరు టు మహారాష్ట్ర బార్డర్ హైవే మెయింటెనెన్స్ కం రెసిడెన్స్ ఇంజనీర్ రవి శంకర్ మాట్లాడుతూ ఫాస్టాగ్ వార్షిర పాస్ ప్రీ బుకింగు 15బ ఆగస్టు నుంచే భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఎఐ) ప్రారంబించిందన్నారు. వార్షిక పాస్ యాక్టివేషన్ అయిన తర్వాత నుంచి ఏడాది. పాటు తేదా 200 ట్రిప్పుల వరకు ఈ వార్షిక పాన్ చెల్లుబాటవుతుందన్నారు. ఆ తర్వాత మళ్లీ రీచార్జ్ చేసుకో వాలి. ఒకవేళ చేసుకోకపోతే సాధారణ ఫాస్టాగ్ తరహాలోనే చెల్లింపులు జరుగుతాయన్నారు. రిజిస్ట్రేషన్ అయిన వాహనం మాత్రమే వార్షిక పాన్ తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేవలం జాతీయ రహదారులపైనే ఈ వార్షిక పాస్ వెల్లుతుందని, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని హైవేలపై ఇది వర్తించదన్నారు. అదే విధంగా ఈ వార్షిక పాస్ వాణిజ్య వాహనాలకు వర్తించదన్నారు. ఎక్కువ ప్రయాణాలు చేసేవారికి ఈ వార్షిక పాస్లి విధానం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ టోల్ ఎక్స్పుర్ట్ మహమ్మద్ రఫీ. క్యూబ్ హైవేస్ మేనేజర్ అక్షయ్ కుమార్. ధర్మారం టోల్ ప్లాజా కాంట్రాక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 19న కామారెడ్డి లో జరిగే ఏచూరి సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరు

### - జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ఈనెల 19 మంగళవారం రోజున సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి సంస్మరణ సభ కామారెడ్డి పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్నదని దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరవుతున్నారని కావున ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులు పార్టీ శ్రేణులు రైతులు కార్మికులు విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు 6 వెంకట్ రాములు కూడా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు వెంకట్ గౌడ్ మొతీరాం నాయక్ కొత్త నరసింహులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్ట్ పర్యాటకులకు పోలీసుల హెచ్చరిక

### - పోచారం ప్రాజెక్టు తిలకించడానికి అనుమతి లేదు

### - ఎస్సై భార్గవ్ గౌడ్

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ సందర్శనకు అనుమతి లేదని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.భారీ వర్షాలతో పోచారం డ్యామ్ పొంగిపొర్లుతుందని, ఈ సమయంలో సందర్శకులను అనుమతిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యాటకులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాల్సిందిగా ఎస్సై పేర్కొన్నారు.

## హసకొత్తూర్ లో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని హసకొత్తూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు పరస్కరిం చుకొని వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుండి పల్లకి సేవతో ఆటపాటలతో,డప్పుల సోంపుతో ఊరేగింపు చేసి మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకొని అక్కడ అక్కడ సుమారు 20 అడుగుల ఎత్తు పైన పురాతన సంప్రదాయం నుండి వస్తున్న గుంజకు ఉట్టి కట్టి గ్రామంలోని ఎవరు బలవంతులో వాళ్ళు వాటిని ఎక్కి ఉట్టి కొట్టి అక్కడ ఉన్న డబ్బులను సొంతం చేసుకొని విజయాన్ని సాధిస్తారు. ఈ సంవత్సరం విజేతగా మారుతీనగర్ కాలనికి చెందిన అజయ్ అనే వ్యక్తి అంత పెద్ద గుంజను యూత్ సభ్యుల సహాయంతో ఎక్కి ఉట్టి కొట్టి విజయం సాధించాడు. అనంతరం అనిల్ ని మారుతీ నగర్ కలని గంగధర్,రవి, అనిల్, ప్రవీణ్,అశోక్, క్రాంతి,అంజి సంఘ సభ్యులు ఘనంగా అజయ్ ని పూలమాలలతో శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విడిసీ అధ్యక్షుడు దర్పల్లి సతీష్,సెక్రటరీ గడ్డం వినోద్, కిషన్ గౌడ్,మేకల క్రాంతి,మనోజ్, శ్రీను, మహిపాల్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు,చిన్నలు ఆయా యూత్ సంబందించిన సభ్యులు చాలా ఉత్సాహంగాపాల్గొన్నారు..

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**సూర్యలింగంపేట్**



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువులు, నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ ప్రజలకు సూచించారు.ఆయన శనివారం లింగంపేట్ మండలంలోని లింగంపేట్ పెద్దవాగు, నాగారం బ్రిడ్జి,పోల్కంపేట్,ఐలాపూర్ పాములవాగులను సందర్శించి పరిశీలించారు. గ్రామాల్లో కార్యదర్శులు భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉంటు ఎలాంటి ప్రమాదాలు జరిగిన సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు అత్యవసరాలు ఉంటే తప్ప బయటకు వెళ్ళరాదని తెలిపారు.మండలంలో 46.5 వర్షపాతం నమోదయిందని వెల్లడించారు.వీరి వెంట ఆర్డీవో పార్థసింహారెడ్డి,ఎంపీడీవో నరేష్, తహసిల్దార్ సురేష్,ఎంపీఓ మలహరి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.